క్లుప్తంగా

భువనగిరి సీపీఎం అభ్యర్థి ఆస్తులు రూ.51లక్షలు

భువనగిరి: భువనగిరి నియోజకవర్గంలో సీపీఎం అభ్యర్థిగా కొండమడుగు నర్సింహ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అఫిడవిట్‌లో తన కుటుంబ ఆస్తులు మొత్తం రూ.51.51 లక్షలు ఉన్నట్లు చూపారు. అప్పులు రూ.3.50 లక్షలు ఉన్నట్లు ప్రకటించారు. ఇందులో ఆయన పేరుమీద చరాస్తులు రూ.1,75,000, తన భార్య పేరు మీద రూ.9,76,708 ఉన్నట్లు చూపారు. అదేవిధంగా తన పేరుమీద స్థిరాస్తులు రూ.30,00,000, తన భార్య పేరుమీద రూ.10,00,000 ఉన్నట్లు పేర్కొన్నారు.

16 నుంచి అయ్యప్పస్వామి మండల మహా పూజలు

భువనగిరి : ఈ నెల 16 నుంచి పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించనున్న మండల మహా పూజల్లో భాగంగా గురువారం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అయిత రాములు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నూనె వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రాములు, విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, నరేంద్ర శర్మ పాల్గొన్నారు.

మట్టి ప్రమిదలు పంపిణీ



మట్టి ప్రమిదలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

మోత్కూరు : మోత్కూరు పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో గురువారం మట్టి ప్రమిదలను మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం కాకుండా దీపావళి పండుగను పట్టణ ప్రజలు నిర్వహించుకోవాలని కోరారు. పర్యావరణానికి హాని కలిగించే వస్తువులను వినియోగించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిట్టా బాలకృష్ణారెడ్డికి పరామర్శ

భువనగిరి : అస్వస్థతకు గురైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డిని గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం వద్ద ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యాలయాన్ని గురువారం ఎంపీ కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డిలు సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ గారు, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం మండల నాయకుడు రామిడి జంగారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోగ కల్పనా వెంకటేష్, రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి,ఎడ్ల అనంత రెడ్డి, శ్రీహరి, పర్రె యాదగిరి, స్వామి, శ్రీశైలం, మల్లేష్, రమేష్ పాల్గొన్నారు.

అవినీతి నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి

భువనగిరి : అవినీతి నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగోర్ల మోదీరాందేవ్ అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన బీసీ విద్యార్థి సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ఓటు అయుధంతో అవినితి నాయకులను ఓడించాలన్నారు. విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలను పట్టని వారికి ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేయొద్దని కోరారు. తుమ్మేటి మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన శంకర్, నాయకులు బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు



కవాతు చేస్తున్న పోలీసులు

భువనగిరి క్రైం : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో గురువారం రూరల్ పోలీసులు, కేంద్ర బలగాలు కలిసి కవాతు నిర్వహించినట్లు రూరల్ ఎస్ఐ వి.సంతోష్‌కుమార్ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంచుతూ వారిలో మనోధైర్యం నింపడానికి పైఅధికారుల సూచన మేరకు కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఎన్నికలకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

భారీగా నామినేషన్ల దాఖలు

- పోటాపోటీగా ర్యాలీలు నిర్వహించిన అభ్యర్థులు
- ఆర్ఓ కార్యాలయాల వద్ద పటిష్ట బందోబస్తు

భువనగిరి : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. గురువారం భువనగిరి నియోజకవర్గానికి ఎనిమిది మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో బీఆర్ఎస్ నుంచి పైళ్ల శేఖర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేయగా ఆయన రిటర్నింగ్ కార్యాలయంలోకి వెళ్లే ముందు ఆయన భార్య వనిత ఎదురొచ్చింది. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి , పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు ఉన్నారు. సీపీఎం నుంచి కొండమడుగు నర్సింహ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, కేంద్ర కమిటి సభ్యుడు చెరుపల్లి సీతారాములు, దయ్యాల నర్సింహ ఉన్నారు. స్వతంత్ర అభ్య ర్థులుగా దేవరకొండ నర్సింహ చారి, మద్దూరి మాధవరెడ్డి, అవుశెట్టి పాండులు నామినేషన్ దాఖలు చేశారు. ధర్మ సమాజ్ పార్టీ నుంచి నల్ల నరేందర్ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తరపున కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి తరపున బీఆర్ఎస్ నాయకులు మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓవైపు.. స్వతంత్ర అభ్యర్థులు మరోవైపు భారీ ర్యాలీలతో రిటర్నింగ్ కార్యాలయాలకు చేరుకుని నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ సమర్పించే కేంద్రాల వద్ద అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు మొత్తం 16 మంది 24 నామినేషన్ సెట్లు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు.



ఆర్ఓకు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న స్వతంత్ర అభ్యర్థి దేవరకొండ నర్సింహా చారి

ర్యాలీగా ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి

భువనగిరిటౌన్ : ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి నల్ల నరేందర్ గురువారం భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ వేశారు. అంతకుముందు జ్యోతిరావు పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఆయన వెంట పార్టీ జిల్లా నాయకులు నర్సింగ్, శివ, మహేష్, రాజేష్, శ్రీకాంత్, సురేష్, రాంబాబు, బాలస్వామి, పరుశురాం పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

భువనగిరిటౌన్ : పట్టణంలో సీపీఎం అభ్యర్థి కొండమడుగు నర్సింహ గురువారం నామినేషన్ వేసిన సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. సాయిబాబా ఆలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్, ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యుడు బట్టుపల్లి అనురాధ పాల్గొన్నారు.

ఆలేరులో..

యాదగిరిగుట్ట: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆలేరులో నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుంది. గురువారం 9 మంది నామినేషన్లు వేసినట్లు ఆర్ఓ వీరారెడ్డి తెలిపారు. అలయన్స్ డెమోక్రటిక్ పార్టీ నుంచి గద్దమీది శ్రావణి, కాంగ్రెస్ నుంచి బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ నుంచి బీర్ల అయిలయ్య తరపున మరో సెట్‌ను బీర్ల అనిత, తెలంగాణ రిపబ్లిక్ పార్టీ నుంచి కందాడి మణిపాల్‌రెడ్డి, నవరంగ కాంగ్రెస్ పార్టీ నుంచి కొత్త కిష్టయ్య , బహుజన ముక్తి పార్టీ నుంచి పెంట రమేష్, స్వతంత్ర అభ్యర్థులు ధీరావత్ గోపినాయక్ , భూక్యా గణేష్, పాలడుగు ఉపేంద్ర నామినేషన్లు వేశారు. ఆర్ఓ కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.



నామినేషన్ పత్రాలను అందజేస్తున్న స్వతంత్ర అభ్యర్థి మాధవరెడ్డి



నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వస్తున్న ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి నల్ల నరేందర్



యాదగిరిగుట్ట : ఆలేరులో ఆర్ఓకు నామినేషన్ పత్రం అందజేస్తున్న గద్దమీది శ్రావణి



ఆర్ఓకు నామినేషన్ పత్రం అందజేస్తున్న భూక్యా గణేష్



యాదగిరిగుట్ట : ఆలేరులో ఆర్ఓకు నామినేషన్ పత్రం అందజేస్తున్న కిష్టయ్య

భువనగిరిలో జరిగిన అభివృద్ధి శూన్యం

భువనగిరి రూరల్: బీఆర్ఎస్ పాలనలో భువనగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బీ ఎన్ తిమ్మాపూర్, వడపర్తి, మన్నెవారి పంపు, హన్మపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బస్వాపూర్, తిమ్మాపూర్ గ్రామస్తులకు నష్టపరిహారం అందించి వారికి న్యాయం జరిగేలా చూస్తానన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యే గా పని చేసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయలేక పోయాడని విమర్శించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వల్దాస్ రాజ్ కాలభైరవ, మండల అధ్యక్షుడు నల్లమాసు శేఖర్ బాల్ నర్సింహ, ప్రభాకర్, వల్లందాసు గందయ్య, నారాయణ, నవీన్, బాలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న గూడూరు నారాయణ రెడ్డి

నామినేషన్ల హడావుడి.. పట్టణంలో ట్రాఫిక్ జామ్

భువనగిరిటౌన్ : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. నామినేషన్లు వేసేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు భారీ ర్యాలీలు నిర్వహించారు. దీంతో పట్టణంలో ట్రాఫిక్ జామైంది. కిలోమీటర్ ప్రయాణానికి గంటకు పైగా సమయం పట్టడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అయితే ట్రాఫిక్ నియంత్రణ చేయడంలో పోలీసులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. బైపాస్ రోడ్డుపై ఉదయం నుంచి సాయంత్రం వరకు లారీలు, కార్గో, ఇతర భారీ వాహనాలు ఆపేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



బస్టాండ్ వద్ద ట్రాఫిక్‌లో నిలిచిన వాహనాలు

ఆంథోల్ మైసమ్మ ఆలయంలో 'కూసుకుంట్ల' పూజలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని శ్రీఆంథోల్ మైసమ్మ దేవాలయంలో గురువారం మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను ఆలయంలో ఉంచి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిర్కటి నిరంజన్, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, నాయకుడు డిల్లీ మాధవరెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో..

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ర్యాలీగా చండూరులో నామినేషన్ వేసేందుకు ర్యాలీగా బయలు దేరి వెళ్లారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ పత్రాలకు పూజలు నిర్వహిస్తున్న మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి

రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవాలి



రామన్నపేట : న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న అదనపు జడ్జి చందన

రామన్నపేట : రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, అదనపు జడ్జి చందన అన్నారు. గురువారం రామన్నపేట కోర్టు ఆవరణలో న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో వారు మాట్లాడారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఉచితంగా న్యాయ సేవలను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ ఉయ్యాల హన్మంత్, పీపీ ఖాజాఅలీ, న్యాయవాదులు నరేందర్‌రావు, బి.డేవిడ్, పాల్వంచ జగతయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, యాదాసు యాదయ్య, నోముల స్వామి, సత్తయ్య, గంగాభవానీ, శివరాజ్, సాయి పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి సూర సుమలత

ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఆలేరురూరల్ : ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి సూర సుమలత అన్నారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక వీఆర్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని మాట్లాడారు. మండల న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావుల రవీందర్‌రెడ్డి, న్యాయవాదులు జి.సాయికృష్ణ, సీసా శ్రీనివాస్, వంగరి.శివకుమార్, తుంగ హరికృష్ణ, రవికుమార్ కళాశాల ప్రిన్సిపల్ అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ : భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జండా ఎగురవేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మందాపురం, సుంకిశాల, పులిగిల్ల గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో పేదలకు చేసిందేమి లేదన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు సక్రమంగా నెరవేర్చలేదని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ఈ ప్రాంత విద్యార్థుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తీసుకు వస్తానన్నారు. పేదలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో చెయ్యి గుర్తు పై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎంపీపీ నూతి రమేష్ , వాకిటి అనంత రెడ్డి, పాశం సత్తి రెడ్డి, బెలిద నాగేశ్వర్, బాత రాజు బాల నర్సింహ, తుమ్మల యుగంధర్ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, పబ్బు ఉపేందర్ బోస్ , చిలుకూరి సత్తిరెడ్డి, కుంభం విద్యాసాగర్ రెడ్డి, వెంకట పాపి రెడ్డి , కంకల కిష్టయ్య, సాయి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ : మాట్లాడుతున్న భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

భువనగిరిరూరల్ : తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బస్వాపురం, బొల్లేపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, టీడీపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందన్నారు. భువనగిరి ప్రజలంతా కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ఎన్నికల్లో భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి తన గెలుపునకు కృషి చేయాలన్నారు. చెయ్యి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో బస్వాపురం మాజీ సర్పంచ్ ఉడుతనారాయణ, మద్ది ముత్యం రెడ్డి, గొలికర్ అశోక్,ఉడుత ఉప్పలయ్య, బబ్బూరి రాములు, దూసరి శివయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి ఎంపీటీసీ గడ్డమీది చంద్రకళ, ముక్కిడి బాలయ్య, ముక్కిడి భాను, కనుకుంట్ల బాబురావు, గోద మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిరూరల్ : పార్టీలో చేరినవారితో కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

మోటకొండూర్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోళ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాల్లో ప్రారంభిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు వరి ధాన్యం విక్రయించేందుకు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. దళారులకు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ వీరస్వామి, మార్కెటింగ్ డీపీఎం సునీల్‌రెడ్డి, ఏపీఎం సత్యనారాయణ, మల్లేష్ పలువురు నాయకులు తదితరుపాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్‌డీఓ నాగిరెడ్డి

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పోతిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాగుల యతిరాజు ఇటీవల గ్రామం నుంచి మండల కేంద్రానికి వెళ్తుండగా సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు సీఈఐఆర్ ద్వారా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సెల్‌ఫోన్ ఆచూకీ కనుగొని గురువారం పోలీసులు అతడికి అప్పగించారు.

మృతుడి బంధువుల రాస్తారోకో

రామన్నపేట: మండలంలోని ఇంద్రపాలనగరంలో ఆత్మహత్య చేసుకున్న కంబాలపల్లి మల్లేష్ బంధువులు గురువారం రామన్నపేటలో చిట్యాల–భువనగిరి రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. మల్లేష్ మృతికి ఎస్ఐ అనుసరించిన వైఖరే కారణమని, ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఆందోళనకారులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేశారు.



రాస్తారోకో చేస్తున్న మృతుడి బంధువులు

రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి పలువురు



పార్టీలో చేరినవారితో రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చింతల వెంకట్‌రెడ్డి, కడవేరు వెంకటేశం, కోడి కృష్ణ, జొర్రిగల వెంకటేశం, అమృతం మహేష్, బొమ్మిడి రాంమనోహర్‌రెడ్డి, గంజి వెంకటేశం, అయిటిపాముల రాజు, కాటబత్తిని వెంకటేశం, వర్కాల వెంకటేశం, సీత పాండు, ఎక్కల్‌దేవ్ సంతోష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి రవీందర్, నల్ల నరేందర్‌రెడ్డి, చింతల రవీందర్‌రెడ్డి, పల్లం సత్యం, జానిబాబు, పల్లం శ్రీను, ఆవుల ఏసు, చింతల మహేందర్, ఆమెర్, మధు, శ్రీహరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కళాకారులపై రాళ్ల దాడి

తుర్కపల్లి: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కళాకారులపై గుర్తుతెలియని వ్యక్తులు రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన తుర్కపల్లి మండలంలోని మాధాపూర్‌లో గురువారం జరిగింది. వివరాలు.. ఆలేరు బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ తరపున వరంగల్ జిల్లాకు చెందిన కళాకారులు గురువారం రాత్రి మాధాపూర్‌లో ప్రచార రథంపై ఆటపాటలతో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు కళాకారుల పైన రాళ్లు విసరడంతో కొట్టే ఐశ్వర్య అనే కళాకారిణి తల, ఛాతికి రాళ్లు తగిలి ప్రచార రథంపై పడిపోయింది. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ అక్కడకు చేరుకొని దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ధర్నాకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తతంగా మారడంతో సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ అక్కడకు వచ్చి దాడి చేసిన వారి పైన చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ధర్నా విరమించారు. బాధితురాలు కోట్టే ఐశ్వర్య స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ తెలిపారు.



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు

యాదగిరిగుట్ట : పట్టణానికి చెందిన పలువురు నాయకులు, రాజాపేట కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చేపదీప్ అంబబాయి, సీనియర్ నాయకులు మొగులగాని సుధాకర్‌గౌడ్, ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన నాయకులు బచ్చగారి భిక్షపతి, పల్లెర్ల అంజయ్య, ఆత్మకూరు(ఎం) సుంకరి అంజయ్య, దుంపల కిషన్‌రెడ్డి గురువారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో గుట్ట పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, సతీష్‌యాదవ్, పాపట్ల నరహరి, శ్రీనివాస్, శంకర్, ప్రవీణ్, మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్ ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు గురువారం మాజీ సర్పంచ్ గోదాసు శశిరేఖ జంగయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో బీజేపీ దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు జనార్దన్, యువమోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి రావుల యాదగిరి, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు కొమ్ము రవి, మీసాల క్రాంతి ఉన్నారు.

నియంత పాలనకు చరమగీతం పాడాలి

మోత్కూరు : నియంత పాలనకు చరమగీతం పాడాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యాలయాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ గౌడ్, అవిశెట్టి అవిలుమల్లు, మందుల సురేష్, వెంకన్న, మలిపెద్ది మల్లారెడ్డి, నర్సింహ, శ్రీను పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి రూరల్ : పెంచికల్‌పాడు గ్రామానికి చెందిన రాజయ్య మృతి చెందాడు. గురువారం హేరేకార్ శ్రీను మృతుడి కుటుంబానికి రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, మల్లికార్జున్ రెడ్డి, సుబ్బులు, సిద్దేశ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామానికి చెందిన కుంచం అంజయ్య(35) అంత్యక్రియలను గురువారం నిర్వహించారు. కేహెఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్‌రెడ్డి సమకూర్చిన రూ. 5వేలను బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.

రాజగోపాల్‌రెడ్డిపై విమర్శలు చేయడం తగదు

చౌటుప్పల్ : కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిపై బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి చేస్తున్న విమర్శలు చేయడం తగదని కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి రవీందర్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బోయ రామచంద్రం అన్నారు. పట్టణ కేంద్రంలోని రాజీవ్‌స్మారక భవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే టికెట్ రాలేదని విచక్షణ కోల్పోయి మతిస్థిమితం లేకుండా విమర్శలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో చింతల వెంకట్‌రెడ్డి, నల్ల నరేందర్‌రెడ్డి, లందగిరి భీమయ్య, చింతల రవీందర్‌రెడ్డి, ఎస్‌కె.జానిబాబు, ఆవుల ఏసు, సామకూర రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి ఘన స్వాగతం



కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చలమల్ల కృష్ణా రెడ్డి

చౌటుప్పల్ : మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు గురువారం ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని ఇంద్రపాల ముత్యాలమ్మ దేవాలయంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి, మునుగోడు అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి, ఇతర నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండల పరిధిలోని దామెర గ్రామంలోని క్యాంపు కార్యాలయం నుంచి భారీ కాన్వాయితో చండూరుకు బయలుదేరారు. అంతకు ముందు బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి తన తల్లి సుగుణమ్మ పాదాలకు వందనం చేసి ఆశీస్సులు పొందాగా ఆయన సతీమణి రజిత తిలకం దిద్దారు.